# నవభూమి హైదరాబాద్

11 జనవరి,2025 శనివారం | పేజీలు:11

www.epaper.navabhoomi.in




## కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి-** ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లేది కలెక్టర్లే కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉంది వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దు క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలి. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలి కలెక్టర్లు ఇందిరమ్మ అర్హుల జాబితాను ఇంచార్జి మినిస్టర్ కు అందించాలి. ఇంచార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలి జనవరి 26 న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలి ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలి ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలి మహిళా అధికారులు బాలికల హాస్టల్స్ కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండి సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి జనవరి 26 తరువాత నేను ఆకస్మిక తనిఖీలు చేస్తా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు

## పది అడుగుల లోతులో పడ్డ భారీ ట్రక్



**హైదరాబాద్, జనవరి 10:** నగరంలోని ఓ ప్రాంతంలో పదే పదే రోడ్డు కుంగుబాటుకు గురవుతోంది. ఎన్ని సార్లు రోడ్డు వేసినప్పటికీ అదే ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా ఈరోజు (శుక్రవారం) కూడా భారీ శబ్ధంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇంతకీ ఆ రోడ్డు ఎక్కడ.. అక్కడ పరిస్థితి ఏంటి.. తాజాగా జరిగిన ఘటన ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నగరంలోని గోషామహల్‌లో మరోసారి చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది. ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్దరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అంతే కాకుండా ప్రతీ సారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని.. కానీ ఇలా జరిగి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్దరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్దంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి. అలాగే సంత జరుగుతుండటంతో కూరగాయల బండ్లు కూడా గుంతలో పడిపోయాయి

## కేటీఆర్‌కు భారీ షాక్ ఇచ్చిన బంజారాహిల్స్ పోలీసులు



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు బంజారాహిల్స్ పోలీసులు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. నిన్న (గురువారం) ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన సంగతి తెలిసిందే. అయితే విచారణ అనంతరం ఎటువంటి అనుమతి లేకుండా ఏసీబీ కార్యాలయం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు సృష్టించారంటూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కాగా, ఇప్పటికే ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు మెడకు చుట్టుకుని కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాజాగా మరో కేసు నమోదు అవ్వడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు.

**ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి కేటీఆర్**

**సిద్దిపేట:** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇవాళ (శుక్రవారం) సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రితోపాటు బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డి సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిన్న (గురువారం) జరిగిన ఏసీబీ విచారణకు సంబంధించిన పలు అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకువచ్చారు. ఏసీబీ విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను పూసగుచ్చినట్లు వివరించారు. అలాగే ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉందని పార్టీ అధినేతకు కేటీఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఈడీ విచారణను ఎలా ఎదుర్కొవాలనే అంశంపై కేటీఆర్‌కు ఆయన దిశానిర్దేశం చేశారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కేసీఆర్ సూచనలు చేశారు

## ఆ షోలు రద్దు చేశామంటూ మళ్లీ ఏంటిది హైకోర్టు అసంతృప్తి




**హైదరాబాద్-నవభూమి:** గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోలకు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

## లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

## ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి చర్యలు






**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి–** స్పెయిన్ పై టెక్నాలజీ మీద క్లినికల్ రోగి ఎంగేజ్మెంట్ క్లినికల్ రోగి ఆర్థిక సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని స్పెయిన్ సీఈఓ ఆండి ఆసవా చెప్పారు గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నగదు ఇవ్వడం జరుగుతుందని టాలెంట్ ఉన్న వారిని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు వెయ్యి మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు ప్రపంచ ఆరోగ్య త కోసం కృషి చేస్తుందని ఆయన వివరించారు 40 మిలియన్ల పేషెంట్లను గుర్తించి వారికి సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు లక్ష రూపాయలు బహుమతులు అందజేస్తున్నామని ప్రదర్శించడానికి ఆయన చెప్పారు

## పని వత్తిడి తట్టుకోలేక బ్యాంకు ఉద్యోగిని బలవన్మణం





**కుత్బుల్లాపూర్ – జనవరి 10:(నవభూమి ప్రతినిధి)–** బాచుపల్లి పి.యస్ పరిధిలో విధి నిర్వహణలో పని ఒత్తిడికి తాళలేని ఓ బ్యాంకు ఉద్యోగిని బలవన్మరం పాల్పండింది.బాచుపల్లి కేఆర్సీఆర్ కాలనీలోని ఎం.ఎస్. రెసిడెన్సీలో ఉంటున్న భర్త ఐటీ ఉద్యోగి, సత్య లావణ్య బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్లోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సహాయ మేనేజర్. కొన్నాళ్లుగా బ్యాంకులో పని ఒత్తిడి ఉన్నట్లు ఆమె బంధుమిత్రుల వద్ద వాపోయిందని సమాచారం.సంక్రాంతికి శుక్రవారం సొంతూరుకు వెళ్లడానికి సన్నాహాలు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం బ్యాంకులో ఉన్నతాధికారులకు చెప్పి ఇంటికి వెళ్లిన ఆమె నేరుగా అపార్ట్మెంట్ టెర్రస్ పైకి వెళ్లి కిందకు దూకారు. తీవ్ర గాయాలపాలైన ఆమెను స్థానికులు ఎస్ఎల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయిందని వైద్యులు తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో ఏపీలోని పిఠాపురానికి చెందినకోటసత్యలావణ్య(32)కు అదే ప్రాంతానికి చెందిన బత్తుల వీరమోహన్ ఐదేళ్ల క్రితం వివాహమైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిబాచ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## రిపబ్లిక్‌డే నుంచి 4 పథకాల అమలు

### కలెక్టర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26 వతేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించాం.. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ, రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే, ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసాం. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలి. లబ్ధిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలి. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీ ల ద్వారా ప్రకటించాలి. ఇప్పటికే, రాష్ట్రంలో 22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేసాం. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలి. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నాం. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి.

## నీటి శుద్ధి కొరకు సివిఆర్ పద్ధతిని ఉపయోగించుకోండి

- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రొఫెసర్ వెంకటేశ్వర్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి–** మురుగు,కెమికల్స్ కలిసిన నీటిని పెద్ద మొత్తంలో శుద్ధి చేసి స్వచ్ఛమైన నీటిగా మార్చడానికి తాము కనిపెట్టిన సివిఆర్ పద్ధతి ఎంతగానో దోహదపడుతుంది అని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.వెంకటేశ్వర్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ మేరకు తాను కనిపెట్టిన సి.వి.ఆర్ సిస్టం ఎలా పనిచేస్తుందో ఆయన ప్రయోగక పూర్వకంగా చేసి చూపించడం జరిగింది. బల్కాపూర్ నాలా 100 మిలియన్ల మురుగు నీరు తాము నాలుగు నెలల సమయంలోనే హెచ్ఎండబ్ల్యూఎస్ ఖైరతాబాద్ వారి వినతి మేరకు శుభ్రపరచి ఇవ్వడం జరిగింది అని ఆయన తెలియజేశారు. ప్రపంచంలోనే అంత ఎక్కువ మొత్తం నీటిని ఇంత తక్కువ సమయంలో అది కూడా ఎలాంటి మిషనరీ ఉపయోగించకుండా తమలాగా శుభ్రపరచడం



ఎవరికి సాధ్యం కాదు అని అన్నారు. అలాగే మూసీ నది ప్రక్షాళన కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 39 మురుగు నీటి ఎస్ టి పి స్థానాలను మూసీ నది వెంబడి నిర్మించదల్చుకున్నారు. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయిన ఎస్ టి పి విధానం లో శుభ్రపరచిన నీరు పూర్తి మలిన పదార్థాలు బయటికి తీసి వేయబడకుండ నీటి పూర్తి వినియోగానికి ఉపయోగపడవు. కానీ తమ సివిఆర్ పద్ధతిలో శుద్ధి చేసిన నీటితో ఇటు వ్యవసాయము అటు చేపల పెంపకము పూర్తిగా సాధ్యమని ఇప్పటిక నిరూపించబడినది కావున రాష్ట్ర ప్రభుత్వానికి తాము సివిఆర్ టెక్ పద్ధతిని ఇవ్వడానికి సుముఖంగా ఉన్నట్టు అయినా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పద్ధతిని ఉపయోగించుకొని రాష్ట్రాన్ని ఉన్నతివైపు నడిపించాలని తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- **హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్**
- **అంతర్ జిల్లా మెగా క్రికెట్ పోటీలు ప్రారంభం**

**కీసర, జనవరి 10,(నవభూమి న్యూస్):** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమని హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ అన్నారు. శుక్రవారం కీసర శివారులో అంతర్ జిల్లా మెగా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు సుంకర నరేష్ తరుపున ప్రత్యేకంగా రేజింగ్ స్టార్ పేరుతో జట్టును పోటీలకు దింపారు. ఈ జట్టుకు వెంకట్ సాయి కెప్టెన్ గా వ్యవహరించారు. మొత్తం తొమ్మిది జట్లు ఈ పోటీలలో తలపడుతున్నాయి. ఐదు రోజుల పాటు పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులందరూ సుంకర నరేష్ ఫోటోతో ఉన్న జెర్సీలు ధరించి మైదానంలో ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . అనంతరం టాస్ వేసి, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర నరేష్ మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో వెనుక బడుతున్నారని అన్నారు. అటువంటి క్రీడాకారులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి, ప్రోత్సహించే దిశగా ఈ క్రికెట్ టోర్నమెంట్



నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా ఆయన రూ. 50 వేల నగదు అందించడం జరుగుతుందని అన్నారు. రెండవ స్థానం కైవసం చేసుకున్న జట్టుకు రూ. 25 వేల నగదు, మూడవ స్థానం కైవసం చేసుకున్న జట్టుకు రూ. 12,500 నగదు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ మేకల, నితిన్ , అరుణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఏఐఓటి ఉత్పత్తి ఎడ్యుజని ఎమోటిఫిక్స్

## ఆర్డర్ పొందిన బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్

**హైదరాబాద్, జనవరి 10 (నవభూమి):** అత్యాధునిక ఏఐఓటి సొల్యూషన్స్‌ను అందించే ప్రముఖ ప్రొవైడర్ బ్లూ క్లౌడ్ సాఫ్ట్‌టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని డిస్కవరీ ఓక్స్ పబ్లిక్ స్కూల్ నుండి తన ఏఐఓటి ఉత్పత్తులు ఎడ్యుజెనీ మరియు ఎమోటిఫిక్స్‌లను అమలు చేయడానికి ఆర్డర్‌ను అందుకున్నట్లు గర్వంగా ప్రకటించింది.ఈ మైలురాయి ప్రాజెక్టులో రూ.105.00 లక్షల ఆర్డర్ విలువతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ఐ )–ఎనేబుల్డ్ ఎడ్యుటెక్ ఉత్పత్తి అయిన ఎడ్యుజెనీ మరియు ఎమోటిఫిక్స్‌ను అమలు చేయడం జరిగింది, ఈ విజయం వినూత్నమైన మరియు పరివర్తనాత్మక పరిష్కారాలను అందించడంలో %దీయూ% యొక్క నైపుణ్యాన్ని నొక్కి చెబుతుంది. ఎడ్యుజెనీ అనేది ఏఐ –ఎనేబుల్డ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ( ఎల్ ఎం ఎస్ ), ఇది అనుకూలీకరించిన విద్యా అనుభవాలను సులభతరం చేయడానికి మరియు బోధకులు మరియు విద్యార్థుల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి రూపొందించబడింది. ఈ ప్లాట్‌ఫామ్ అపరిమిత వీడియో కోర్సులు, ప్రత్యక్ష తరగతులు, టెక్స్ట్ కోర్సులు మరియు ప్రాజెక్ట్‌లను అందిస్తుంది, ఇది గొప్ప మరియు విభిన్న విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ఎడ్యుజెని యొక్క ఏఐ –ఆధారిత అభ్యాస మార్గాలు వ్యక్తిగత అభ్యాస శైలులు మరియు అవసరాలకు అనుగుణంగా ఉంటాయి, అవగాహన మరియు నిలుపుదలని పెంచే వ్యక్తిగతీకరించిన విద్యా ప్రయాణాలను

BLUE CLOUD SOFTECH
serving technology better

అందిస్తాయి. ఎమోటిఫిక్స్ అనేది బ్లూ క్లౌడ్ యొక్క ఉత్పత్తి, ఇది ఎండ్ టు ఎండ్ ఏఐఓటి సర్వీస్ సరఫరాదారు. సంవత్సరాలుగా, బ్లూ క్లౌడ్ ఉత్పత్తి ప్రదర్శనలో దాని అసాధారణ స్థానాన్ని సాధించింది. సాఫ్ట్‌వేర్ నిపుణులు, డొమైన్ నిపుణులు %ఠ% సర్టిఫైడ్ ఇంజనీర్లతో, మేము బ్లూ క్లౌడ్ వద్ద స్టార్టప్‌లు %ఠ% స్కేల్డ్ ఎంటర్‌ప్రైజెస్‌లకు ఆన్–డిమాండ్, ఆన్–సైట్ %ఠ% రిమోట్ ఐటి పరిష్కారాలను అందిస్తాము. ఎమోటిఫిక్స్ ఇప్పుడు లింగం మరియు వయస్సు డిటెక్టర్, స్మైల్ డిటెక్టర్, సన్‌గ్లాస్ డిటెక్టర్, ఫేస్ ఫీచర్ ట్రాకర్ మరియు పుల్– హెచ్చి ఫేస్ ట్రాకర్ వంటి మరింత అధునాతన లక్షణాలను కలిగి ఉన్న మరిన్ని ఉత్పత్తులను అందిస్తుంది. ఎమోటిఫిక్స్ ఫేస్ రికగ్నిషన్ ఉత్పత్తులను యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్స్, నిఘా వ్యవస్థలు, కంప్యూటర్ సెక్యూరిటీ, బ్యాంకింగ్, వినోదం, చట్ట అమలు అప్లికేషన్లు, కస్టమర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ మరియు మరెన్నో కోసం ఉపయోగించవచ్చు.

## ఫిబ్రవరి 5,6న పాల్వంచ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

**పాల్వంచ జనవరి 10 నవభూమి ప్రతినిధి:** ఫిబ్రవరి 5, 6న పాల్వంచ లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని మండలాల నుండి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఈ మహాసభలకు హాజరవుతారన్నారు. ఎస్ఎఫ్ఐ భవిష్యత్తు, ఉద్యమాలకు కావాల్సిన కార్యాచరణను ఈ మహాసభలలో తీసుకోనున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యారంగా, సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేస్తూ, విద్యారంగం కాషాయీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా, విద్యారంగంలో ప్రజాతంత్ర, లౌకిక భావాలు వ్యాప్తికై, విద్యా పరిరక్షణకై విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు నిరంతరం విద్యార్థుల మధ్య ఉండి పోరాడేటువంటి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. జిల్లాలో విద్యార్థుల సమస్యలపై 15 రోజులు పాటు 1250 కిలోమీటర్లు సైకిల్ యాత్ర,

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం



కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి) జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అలకలాంబ నిర్ణయం మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు , షేక్ రఫీయా బేగంకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా ఆర్డర్ కాపీ అందజేయడం జరిగింది . రఫియా బేగం నా వంతు శక్తివంచన లేకుండా మహిళా కాంగ్రెస్ కొరకై పార్టీ కొరకే పని చేస్తానని ధన్యవాదములు తెలియపరిచారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చంద్రారెడ్డి- కౌన్సిలర్ పంగ హరిబాబు



**నాగారం,జనవరి10,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులోని అన్నమయ్య కాలనీలో శుక్రవారం మున్సిపల్ సాధారణ నిధులు రూ. 35 లక్షలతో చేపట్టుతున్న సి సి రోడ్డు నిర్మాణానికి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు తో కలసి సీ సీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ సీ సీ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి లాభాపేక్ష కు పోకుండా ప్రామాణికంగా నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు,19వ వార్డు కౌన్సిలర్ సూర్వి శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సముద్ర ఎంటర్ప్రైసెస్‌ను ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్

**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ హైటెన్షన్ రోడ్ లో నాగరాజు హేమంత్ నూతనంగా ఏర్పాటు చేసిన సముద్ర ఎంటర్ప్రైసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి సముద్ర ఎంటర్ప్రైసెస్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి బీజేపీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి,చంద్రా రెడ్డి,నార్లకంటి దుర్గయ్య, శ్రావణ్, నర్సింహా, శివ తదితరులు పాల్గొన్నారు





# మన సంస్కృతికి ప్రతీకలే పండుగలు

■ ఫ్రెండ్స్ వెల్ఫేర్, కొమిరిశెట్టి ఫౌండేషన్

■ మహిళలకు ముగ్గుల పోటీలు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 10:** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు అని మాజీ కార్పొరేటర్, కొమరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని విద్యానికేతన్ మోడల్ హై స్కూల్ లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికిరావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి యువతరం మన పురాతన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయని, గోమయంతో అలికి ముగ్గులు వేయడం వలన క్రిమి కీటకాదులు ఇంటిలోనికి ప్రవేశించవని పేర్కొన్నారు. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో కదులుతుండడం వల్ల వ్యాయామ ప్రక్రియ జరిగి మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని వైద్యులు తెలిపారని చెప్పారు. ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెల రోజులు అత్యంత ఉత్సాహంగా వేకువజామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామాచారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# మన్భూమ్,బాలకృష్ణ నుండి పరికి చెరువును కాపాడండీ

■ హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్






**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ మండల జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్లలో విస్తరించి ఉన్న పరికిచెరువు ను కాపాడాలని సిపిఐ నాయకులు హైడ్రా కమీషనర్ రంగనాథ్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం పరికి చెరువు 45 ఎకరాలుగా ఉందని నేడు కనీసం 15 ఎకరాలు కూడా లేదని ఇప్పటికైనా హైడ్రా స్పందించి పరికి చెరువును పూడ్చి నిర్మాణాలు చేస్తున్న మన్భూమ్ కన్ స్ట్రక్షన్స్ నిర్మాణాలను ఆపివెయ్యాలని,అదే విధంగా రాజీవగృహ కల్ప,భూదేవి హిల్స్ పేరుతో చెరువును పూడ్చివేసి లక్షలకు అమ్ముకుంటున్న బాలకృష్ణ వల్ల చెరువు కబ్జాకు గురైందని ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకొంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణంను కాపాడుకోగల్గుతామని లేకపోతే కొద్ది నెలలో అక్కడ చెరువు ఆనవాళ్లు కూడా కనిపించకుండా మొత్తం అన్యక్రాంతం అవుతుందని అన్నారు. పరికి చెరువు లేకపోతే భవిష్యత్తులో స్థానిక ప్రజలు నీటితో ఇబ్బందిపడాల్సివస్తుందని కావున హైడ్రా కమీషనర్ గారు స్పందించి వెంటనే పరికి చెరువును సర్వే చెయ్యించి హద్దులు గుర్తించి శాశ్వాత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్,సిపిఐ నాయకులు మహేందర్,ప్రభాకర్,సోమన్న లు

# వైకుంఠ ఏకాదశి పర్వదినం చాలా పవిత్రమైనది

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

■ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** వైకుంఠ ఏకాదశి పండగ మనందరికీ ఎంతో ప్రాముఖ్యమైనది చాలా పవిత్రమైనదని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వైకుంఠ ఏకాదశి దినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆయన సతీమణి శ్యామల దేవి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయభిలాషులకు వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్త శుద్ధితో కల్మషం లేకుండా శ్రీ మహా విష్ణువునకు పూజాదికాలు నిర్వహించి ఉపవాసం ఉంటే.మానవ జీవితంలో ఉత్తమ ఆధ్యాత్మిక మార్గం కనుగొనవచ్చు అని. అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనంపై విహరిస్తూ మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి. భక్తులకు దర్శనం ఇస్తారని పురాణాలు చెపుతున్నాయన్నారు. ఉత్తర ద్వారం గుండా సాక్ష్యత్తు మహా మహావిష్ణువు దర్శిస్తే..మోక్షం కలుగుతుందని, సర్వ జనులకు శుభం కలగాలన్నారు. మహావిష్ణువు అనుగ్రహము మీకు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ వద్దేపల్లి రాజేశ్వర్ రావు, దేవి నేనీ ప్రసాద్, సీతారామ రావు, నాని, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను యాప్ పూర్తి చేయాలి: కమిషనర్ సత్యానారాయణ



**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం , ఎల్ఆర్ఎస్ అప్లై చేసుకున్న వారందరనీ ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా గుర్తించి వాళ్ళ అప్లై చేసుకున్న స్థలాలను పరిశీలించి వాటిని జిఐఎస్ సర్వేలో తీసుకొని, మొదట కట్టిన వెయ్యి రూపాయలు మినహాయించి మిగిలిన బ్యాలెన్స్ అమౌంట్ ఎంత కట్టాలో నోటీస్ ద్వారా వాళ్ళకి చేరవేయాలి, అదేవిధంగా ఇంకా కావాల్సిన రిక్వైడ్ డాక్యుమెంట్స్ నోటీసు ద్వారా చేరవేయాలి, ఈ విధంగా ఎల్ఆర్ఎస్ సర్వే పూర్తి చేయాలని కమిషనర్ సత్యనారాయణ రావు టిపిఓ సంజన , మున్సిపల్ ఆఫీసు నందు వార్డ్ ఆఫీసర్లకు రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న, కార్పొరేటర్ సునీతా రాము యాదవ్ దంపతులు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో గల న్యూ మిర్జాల్ గూడ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి సందర్బంగా ఆలయాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ముక్కోటి ఏకాదశి సందర్భంగా మన్సూరాబాద్ ఆదిత్య నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మరియు విజయశ్రీ కాలనీలో వున్న వెంకటేశ్వర స్వామి ఆలయాల దగ్గర ఏర్పాట్లను ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఈరోజు ఉదయం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి పరిశీలించి తగిన సూచనలు చేసారు. ఏకాదశి సందర్భంగా భక్తులందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములు ప్రసాదించి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలోలి డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య గారు, సురకంటి రంగారెడ్డి నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, సాయిరాం గౌడ్ జయతేజ తదితరులు పాల్గొన్నారు



# సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని జీ తెలుగు సినిమాలు

### ■ కల్కి 2898 ఏడీ, సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్!

**కరీంనగర్, 09, జనవరి ( నవభూమి ):** తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీ తెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రామాలతో వినోదం పంచేందుకు సిద్దమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది. అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈ జనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది మీ జీ తెలుగు!ఈ సంక్రాంతి సంబరాల్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని అందిస్తోంది జీ తెలుగు. పురాణాలు, సైన్స్ ఫిక్షన్, అదిరిపోయే విజువల్స్ మేళవించిన ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె వంటి నటుల అద్భుత నటన ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులను మెప్పించి బిగ్గెస్ట్ హిట్గా నిలిపింది. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు మరో అద్భుత అవకాశం కల్పిస్తోంది. %ఙ్ఞేష్ట్ర ఢ ఔఱఅ%







కాంటెస్ట్ని నిర్వహిస్తోంది జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చు. ఈ కాంటెస్ట్లో గెలిచిన మొదటి అయిదుగురు కల్కి 2 సెట్స్ సందర్శన, 100 మంది కల్కి థీమ్తో అదిరిపోయే బహుమతులు అందుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ కాంటెస్ట్లో పాల్గొనండి!

జీ తెలుగు సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ %ఎం% వైల్డ్ ఫైర్ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారు. బేబీ సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య, యాంకర్ ప్రదీప్ మాచిరాజు, వందేమాతరం శ్రీనివాస్,సీనియర్ హీరోయిన్ రాధ, మన్మథుడు సినిమా ఫేమ్ అన్షు, దర్శకుడు, నటుడు ఎస్.జె.సూర్య హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి!

## కంటోన్మెంట్ సివిల్ నామినేటెడ్ సభ్యునిగా

# నియమితులైన జయ రామకృష్ణ

### ■ రామకృష్ణను సన్మానించిన బీజేపీ నాయకులు





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జనవరి 10-** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మరో ఏడాది పాటు నామినేటెడ్ మెంబర్ గా నియామకం అయిన జన్యువుల రామకృష్ణ ను బీజేపీ సీనియర్ నాయకులు, పూర్వ బీజేపీ వార్డ్ అధ్యక్షులు రామకృష్ణ ను కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ "భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం గల పార్టీ అని పనిచేసే ప్రతి వ్యక్తికి గుర్తింపును ఇస్తుందని కంటోన్మెంట్ లోని పూర్వ బీజేపీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కృషితో కంటోన్మెంట్ ను అనేక అభివృద్ధి పనులు చేపట్టామని అందుకు తగిన గుర్తింపుగా తిరిగి మరో అవకాశాన్ని అందించారని, ఈ పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధికి, కంటోన్మెంట్ ప్రజల సేవకై తనకు మరో అవకాశం లభించిందని ఈ పదవి, కంటోన్మెంట్ ప్రజల సహకారం, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తల ఆశీర్వాదం వల్ల లభించిందని పేర్కొంటూ ప్రజల మధ్యలో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీఎన్ శ్రీనివాస్, అశోక్, రజమల్లేష్, అజయ్ గౌడ్, కిరణ్ కుమార్, విజయ్, నాగభూషణం రెడ్డి, శ్రీధర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

**రాబోయే ఎన్నికల ఏదైనా విజయం బీజేపీ దే జన్యావుల రామకృష్ణ**

రాబోయే రోజుల్లో ఎలాంటి ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం సాధిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కంటోన్మెంట్ నియోజక వర్గంలోని 8 వార్డులకు నూతన అధ్యక్షులను నియమించారు. వారిచే సమావేశం ఏర్పాటు చేసిన రామకృష్ణ పలు అంశాలపై చర్చించారు. కంటోన్మెంట్ లో గడప గడపకు బీజేపీ ని తీసుకువెళ్లాలని కలసిగట్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై పోరాడుతూ పార్టీ ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నూతన వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ బీజేపీ నూతన వార్డ్ అధ్యక్షులు**

వార్డు 1 - జైపాల్ రాకేష్,వార్డు 2 - మండుల శ్రావణ్యా వార్డు 3- ఐతా అరుణ్ , వార్డు 4 - సచిన్ ఖంకే, వార్డు 5 - బల్దా సంతోష్ కుమార్, వార్డు 6 - ప్రతీక్ లోధా, వార్డు 7 - బి .సి . పవన్ కుమార్ , వార్డు 8 - పింజర ప్రవీణ్ వార్డు 150 జిహెచ్ఎంసి డివిజన్ - బన్సిలాల్ జితేంద్ర కుమార్

# 23వ డివిజన్లో ఘనంగా ముగ్గుల పోటీలు

### ■ ప్రారంభించిన కార్పొరేటర్ మక్బుల్



**ఖమ్మం, నవభూమి జనవరి 10:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఖమ్మం నగరం 23 డివిజన్లో కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శాంతినగర్ పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు చిన్నారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా సంబరాల సంక్రాంతిని పురస్కరించుకొని డివిజన్లోని మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు మెహేంది పోటీలో నిర్వహిస్తున్నామని గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయలతో పాటు ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో దాదాపు 200 మంది మహిళలు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కుటుంబ సభ్యులు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకుని దేవాలయం అయ్యగారు వెంకట రమణ చార్టులు వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామివారి త్రిర్థ ప్రసాదములు మరియు ఆశీర్వచమునులు పొందినము. ఈ కార్యక్రమంలో మా అన్నగారు నాగేందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్,మాజీ కార్పొరేటర్ మంజుల గౌడ్ పాల్గొన్నారు

# స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం లో శ్రీ వెంకటేశ్వర స్వామిని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రజలు అందరిపై శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు

# కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా,జనవరి10,(నవభూమి న్యూస్):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుషాయిగూడ లోని శ్రీ వేంకటేశ్వరుని ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ఛైర్మెన్ సంకురి శ్రీనివాస్ గౌడ్ ,ఈఓ వీరేశం,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి,సీత రామ్ రెడ్డి,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,కాశెట్టి ప్రసాద్,పెద్ది నాగరాజ్ ,విట్టల్ నాయక్ ,నాగిళ్ల బాల్ రెడ్డి ,శ్రీకాంత్ గౌడ్ ,అజీద్ ,లింగం ,గోపాల్ యాదవ్ ,సుజీత్ రెడ్డి ,ఉప్పల శ్రీనివాస్ ,సాకేత్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- రూ.4.4 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 10:** మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ఇజ్జత్ నగర్, సాయి నగర్, కాకతీయ హిల్స్, నవభారత్ నగర్, యశోద హాస్పిటల్ వద్ద, ఆదిత్య నగర్, మాతృశ్రీ నగర్ లలో 4 కోట్ల 4 లక్షల 20 వేల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలియచేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, ఆయా కాలనీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదినం చాలా పవిత్రమైనది

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు






**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** వైకుంఠ ఏకాదశి పండగ మనందరికీ ఎంతో ప్రాముఖ్యమైనది చాలా పవిత్రమైనదని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వైకుంఠ ఏకాదశి దినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆయన సతీమణి శ్యామల దేవి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయభిలాషులకు వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్త శుద్ధితో కల్మషం లేకుండా శ్రీ మహా విష్ణువునకు పూజాదికాలు నిర్వహించి ఉపవాసం ఉంటే.మానవ జీవితంలో ఉత్తమ ఆధ్యాత్మిక మార్గం కనుగొనవచ్చు అని. అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనంపై విహరిస్తూ మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి. భక్తులకు దర్శనం ఇస్తారని పురాణాలు చెపుతున్నాయన్నారు. ఉత్తర ద్వారం గుండా సాక్ష్యత్తు మహా మహావిష్ణువు దర్శిస్తే..మోక్షం కలుగుతుందని, సర్వ జనులకు శుభం కలగాలన్నారు. మహావిష్ణువు అనుగ్రహము మీకు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, దేవి నేనీ ప్రసాద్, సీతారామ రావు, నాని, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా అమృతాభిషేకం

**పాల్వంచ టౌన్ జనవరి10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశపురం జగన్నాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు కుంకుమ గాజులు హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం పంచ హారతులు నివేదన నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజినీకుమారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఈనెల 13న దేవాలయంలో చండీ హోమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హోమం సోమవారం నిర్వహించబడును. ఈ చండీ హోమం జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు కలుగుతాయని ఆర్థిక బాధలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు



చెబుతున్నారు. ఈ చండీ హోమం లో పాల్గొని భక్తులు ముందుగా కానీ అదే రోజు గాని రూ2516.%యా% చెల్లించిటికెట్ పొంది. మీ గోత్ర నామములు నమోదు చేసుకోవాలి. చండీ హోమంలో పాల్గొనే దంపతులకు శేష వస్త్ర ప్రసాదములతో పాటు ఉచిత అన్న ప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొని అవకాశం లేని వారి పేద సంకల్పం చేసి హోమం నిర్వహించబడును. ఈ హోమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి కండువా ను ధరించి. ఆడవారు చీర ధరించాలి.

## అల్వాల్లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే, మానంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జనవరి 10 :** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను వాడవాడల్లా జరుపుకున్నారు సుభాష్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమక్షంలో నిమ్మ అశోక్ రెడ్డి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పద్మారావు కేబుల్ శేఖర్ సంజీవరావు శివకుమార్ పద్మ జ్యోతి సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఓల్డ్ ఆల్వాల్ లేబర్ అడ్డా దగ్గర మైనంపల్లి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు మాజీ కౌన్సిలర్ సూర్య కిరణ్ దేవేందర్ మధు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉదయ్ ప్రవీణ్ జాజుల బాలయ్య బలవంత రెడ్డి రాజసింహారెడ్డి నాగేశ్వరరావు శకుంతల నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు









## నవభూమి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** శ్రీ చక్ర సహిత మహామయి రాజరాజేశ్వరి దేవస్థానం లో దేవాలయ చైర్మన్ ఎం ఆగమయ్య ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు భాషా ప్రచారకర్త సూధం కేశవులు హాజరు కావడం జరిగినది, దేవాలయం అయ్యగారు విశ్వేశ్వరయ్య నూతన క్యాలెండర్ పూజా కార్యక్రమం నిర్వహించనైనది, చైర్మన్ మాట్లాడుతూ సంవత్సర మొత్తానికి దినచర్యగా దిక్సూచిగా పండుగలు ముఖ్య కార్యక్రమాలను తెలుసుకోవడానికి ఉపయోగపడేది క్యాలెండర్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జేఎన్టీయూహెచ్ కాంటీన్ కుంభకోణంపై తగిన చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్ ఆరోపణ
- టెండర్ ప్రక్రియ లేకుండా నడిపినందుకు
- యూనివర్సిటీకి కోటి రూపాయల నష్టం
- న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం చేస్తుంది



**కూకట్పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ కాంటీన్ కుంభకోణం పై తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జేఎన్టీయూ హెచ్ కాంటీన్ విషయంలో జరిగిన కుంభకోణం పై తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 నుంచి శ్రీ సాయి క్యాటరర్స్ నిర్వహిస్తున్న కాంటీన్ ఆ తరువాత ఎటువంటి టెండర్ లేకుండా క్యాంటీన్ నడుపుకుంటూ అనేక నిబంధనలను ఉల్లంఘిస్తూ, విశ్వవిద్యాలయానికి ఆర్థిక నష్టాన్ని కలిగించిందన్నారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఏనాడు ఆర్థిక సహాయం కాని ఫీజు మాఫీ చెయ్యలేదన్నారు. కానీ కాంట్రాక్టర్లు మాత్రం నాణ్యత లేని ఆహారం పెట్టినా ఉపేక్షిస్తున్నారని తెలిపారు. టెండర్ అనేదే లేకుండా ఎటువంటి రుసుము లేకుండా క్యాంటీన్ ను నడపడానికి అనుమతించడం వెనుక ఉన్న అందరి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీ సాయి క్యాటరర్స్కి అనధికారంగా పొడిగింపులు ఇచ్చి, సరైన కారణాలు లేకుండా నూతన టెండర్ ప్రక్రియను నిర్వహించకపోవడం వల్ల యూనివర్సిటీకి దాదాపు కోటి రూపాయల నష్టం జరిగిందన్నారు. యూనివర్సిటీ అనుమతి లేకుండా పానీ పూరీ స్టాల్, కోకా కోలా స్టేషన్, ఫ్రాంకీ స్టాల్ వంటి అనధికార స్టాల్స్ నడుపుతున్నారని విమర్శించారు. జూన్ 2024లో జీహెచ్ఎంసీ తనిఖీ నిర్వహించగా, పరిశుభ్రమైన పరిస్థితుల లేమి, కాలం చెల్లిన పదార్థాలను వంటకాల్లో వాడుతున్నట్లు బయటపడిందని తెలిపారు. అయినప్పటికీ శ్రీ సాయి క్యాటరర్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయాలను గతంలో కూడా యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకొని యూనివర్సిటీకి జరిగిన ఆర్థిక నష్టాన్ని వెంటనే తిరిగి వసూలు చేయాలన్నారు. యూనివర్సిటీని మోసం చేస్తూ అనధికార స్టాల్స్ నడిపినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జేఎన్టీయూ హెచ్లో కాంటీన్ అక్రమాలు మాత్రమే కాకుండా అనేక కుంభకోణాలు జరుగుతున్నాయి. వాటన్నింటినీ బయటపెట్టి, న్యాయం జరిగే వరకు ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో పారదర్శకత కోసం మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీస్ కోకన్వీనర్ నాగరాజు, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ పూజిత్, రిషి, జగన్, అరవింద్, ఇస్మైల్, గౌతమ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :**ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని విష్ణు ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు ఏకాదశి సందర్భంగా కూకట్ పల్లి, భరత్ నగర్, బేగంపేట, మోతి నగర్ ల లోని రంగనాథ స్వామి వెంకటేశ్వర స్వామి వార్లకు తెల్లవారు జాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులందరూ చల్లగా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



**పాల్వంచ జనవరి 10 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని జగన్నాథపురం గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా ఆటో నుజ్జు నుజ్జు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు అతి వేగంగా భద్రాచలం వైపు వెళుతున్న కారు, జగన్నాథపురం వద్ద ఆగి ఉన్న ఆటో ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో లో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని పాల్వంచ లోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి, వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసు కున్న రూరల్ ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన విషయాలను స్థానికులను అడిగి తెలుసు కున్నారు. జగన్నాథపురం యాక్సిడెంట్ బాధితులను పరామర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల, మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కారు, ఆటో ఢీ కొన్న సంఘటనలో ఐదుగురు వ్యక్తులకు



గాయాలయ్యాయి. క్షతగాత్రులను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర తో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. క్షతగాత్రుల బంధువులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, గంధం నరసింహారావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, కొండం పుల్లయ్య, కుమార్, జగన్నాథపురం గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భగా శ్రీ వేంకటేశ్వర స్వామీని దర్శించుకొని కాంగ్రెస్ పార్టీ నేతలు



**కాప్రా,జనవరి10,(నవభూమిన్యూస్):** ఉద్దెమర్రి శ్రీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం చైర్మన్ శ్రీమతి ఆడెపు ఉమామహేశ్వరి నేత ఆహ్వానం మేరకు శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భగా శ్రీ వేంకటేశ్వర స్వామీ వారి దర్శించుకొని ప్రత్యేక పూజలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఉద్దెమర్రి శ్రీ వేంకటేశ్వర స్వామీ దేవస్థానం చైర్మన్ శ్రీమతి ఆడెపు ఉమామహేశ్వరి నేత,వారి భర్త శ్రీ బొద్దుల నిర్మల వేంకటగిరి ప్రసాద్ నేత వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులు మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఎ సి పి,వెంకట్ రెడ్డి,ట్రాఫిక్ ఎ సి పి హేమంత్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యాదగిరి,పడమటి మల్లారెడ్డి ,సురేందర్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ గౌడ్, సంతోష్ చారి లను స్వామివారి ప్రసాదాలతో ఘనంగా సన్మానించారు.

# ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతిక

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి):** ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతిక అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరూస్ జరుగుతున్న క్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఈద్గా లో ముస్లిం పెద్దలు, రషీద్ భాయ్ ఆద్వర్యంలో ఖవాలీ (భజన) నిర్వహించారు. అనంతరం ఖాజా గరీబ్ నవాజ్ ని స్మరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, ఈద్గా సెక్రెటరీ మున్నా షౌకత్ అలీ, రసూల్, చిన్న మున్నా, మజాహార్,నవాజ్ భాయ్, అనిల్, బాలస్వామి, కృష్ణ, రాజు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జన్నారం,నవభూమి:-** మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు విద్యార్థినిలచే ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి తపాల్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మురళి మాజి సర్పంచ్ జాడి గంగాధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యార్థులకు తెలియజేసి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.


# ముక్కోటి ఏకాదశి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి, రంగారావులు





**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామం లోని శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, వివేకానంద నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ముగ్గుల పోటీలు




**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు చూడ చక్కని ముగ్గులతో అలరించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకటేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ముగ్గుల పోటీలన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రైతులు వెదజల్లే పద్ధతులను అలవరుచుకోవాలి

**గార్ల, నవభూమి, జనవరి 10:** రైతులు వెదజల్లే పద్ధతులను అలవరుచుకోవాలని,ఈ సాగు వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా నేరుగా వెదజల్లే పద్ధతులను శుక్రవారం గార్ల మండలం పుల్లూరులో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఆహార భద్రత పథకం ద్వారా రాయితీ పై అందించే వరి విత్తనాలు వెదజల్లి యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే అధిక లాభాలు గడించవచ్చునన్నారు. పంటలో పెరిగే కలుపు నివారణ చేసిన నెల రోజుల తర్వాత వ్యవసాయ..

# బీజేపీ పార్టీ పటిష్టతకు కృషి చేసి పార్టీని బలోపేతం చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** సంస్థగతంగా కింది స్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేసి పార్టీని బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లీ పార్ట్ 2 (పాపిరెడ్డి నగర్) డివిజన్ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమితులైన బాలు యాదవ్ శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలు యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ మనపై పెట్టుకున్నటువంటి నమ్మకాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకుని తగిన సమయాన్ని ఇచ్చి రానున్న రోజుల్లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేయాలన్నారు. బాలు యాదవ్ కు పలు సూచనలు చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, కార్యదర్శి రాజిరెడ్డి, మురళి, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం




**గార్ల, నవభూమి, జనవరి 10:** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్లు మంజూరు చేసేందుకు పూర్తి సన్నాహాలు చేస్తుందని, ఎవరు ఇళ్లు రావని ఆందోళన చెందవద్దని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య అన్నారు. గార్ల మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో శుక్రవారం ఇందిరమ్మ గృహ పథకం నమూన ఇంటికి శంకుస్థాపన చేసిన అనంతరం మండలం పరిధిలోని అయా ప్రాంతాల లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల పట్ల వివక్షత పూరితంగా వ్యవహరించడం వల్ల సంక్షేమ పథకాల అమలు ఆలస్యమవుతుందన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సర్వే జరుగుతుందని, సర్వే నివేదిక అనుగుణంగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు కొన్ని దుష్ట శక్తులు సాగిస్తున్న ప్రచారాన్ని ప్రజలేవ్వరు నమ్మవద్దని కనకయ్య కోరారు. తొలుత మండలం పరిధిలోని శేరిపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కారం నవీన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, గార్ల తహసీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, గార్ల –బయ్యారం సిఐ రవి కుమార్, గార్ల ఎస్ ఐ రియాజ్ పాష,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, గార్ల మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు అందనాల రాజీవ్ నాయుడు, పార్టీ నాయకులు కట్టా శ్రీనివాస్, బానోతు హోతిరాం, షేక్ యాకుబ్ పాష, బాబు లాల్, రవి, ఎండీ మోయిన్, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టియు వర్సిటీలో డ్రైనేజీ వ్యవస్థ పనులకు శ్రీకారం చుట్టిన ఉన్నతాధికారులు

## నవభూమి పత్రిక కథనాలకు స్పందన





**కూకట్‌పల్లి, జనవరి 10, నవభూమి ప్రతినిధి:** ఇటీవలి కాలంలో నవ భూమి పత్రికల్లో కూకట్పల్లి జేఎన్టీయూహెచ్ వర్సిటీలో నెలకొన్న అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి వచ్చిన వరుస కథనాలకు ఎట్టకేలకు జే ఎన్ టి యు హెచ్ ఉన్నతాధికారులు స్పందించారు. దీని పై ఎన్ టి యు హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు అస్తవ్యస్త డ్రైనేజీ పనులపై పలుమార్లు అధికారులను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. క్షేత్రస్థాయిలో డ్రైనేజీల వాస్తవ పరిస్థితిని చూసి చర్యలకు శ్రీకారం చుట్టారు. వర్సిటీ ఆవరణలోని కిన్నెర వసతి గృహం వెనుక భాగంలో డ్రైనేజీ కి అడ్డంగా ఉన్న చెత్తను జేసిబి లతో అడ్డు తొలగించి, అక్కడ ఉన్న మురుగు నీరును దారి మళ్లించి దుర్వాసనను అరికట్టారు. ఇందుకు గాను జె ఎన్ టి యు హెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు అధికారులకు, పత్రికా మిత్రులకు మరియు నవభూమి పత్రికా యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శిల్పా బృందావనం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వైకుంఠ ద్వారం దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యూత్ నాయకులు సాయి గౌడ్, రాజు పాల్గొన్నారు.

# జక్కు ఫ్యామిలి ఆధ్వర్యంలో రంగవల్లిల (ముగ్గు) పోటీలు

**జన్నారం-నవభూమి:-** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు (ఓల్డ్) స్లేట్ హై స్కూల్లో రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నారు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కోరారు.

# శ్రమ దోపిడీని అరికట్టాలి

## కూకట్‌పల్లి నియోజకవర్గం కార్యదర్శి సామల వెంకట్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** ఆయా కంపెనీలలో పనిచేసే వారి శ్రమ దోపిడిని అరికట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం కార్యదర్శి సామల వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ అండ్ టీ నారాయణ స్వామి కంపెనీతో పాటు మరి కొన్ని కంపెనీలలో వారానికి 90 గంటలు పని చేయాలని నిరంకుశంగా మాట్లాడారన్నారు. లక్షల రూపాయలు పెట్టి చదువుకొని ఉద్యోగాలు చేస్తున్న వారిని, బానిసలుగా పని చేయించుకోవాలనే నిర్ణయం మానుకోవాలన్నారు. పెట్టుబడి దారులు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సబ్సిడీ లు పొందుతున్నారు అని అన్నారు. శ్రమ దోపిడి పై అమెరికా లో 110 సంవత్సరాల క్రితమే కమ్యూనిస్ట్ పార్టీ పోరాటం చేసిందన్నారు..రోజుకు 16 గంటల పని నుండి 8 గంటలకు మార్పిందన్నారు. ఈ పోరాటం లో 8 మంది మరణించారని, దానికి గుర్తుగానే మేడే రోజు ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం



**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి–** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3348 దరఖాస్తులు అందాయి. ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2871 దరఖాస్తులు వచ్చాయి,పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 147, విద్యుత్ శాఖ కు సంబంధించి 130, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇతర శాఖలకు సంబంధించి 145 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

# వడ్డేపల్లి రాజేశ్వరరావుకు వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, జనవరి 10, (నవభూమి ప్రతినిధి) :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి తూము శైలేష్ కుమార్, యువ మోర్చా నాయకుడు ప్రణవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాన్ని ఇచ్చి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

**ఖమ్మం (క్రైం), నవభూమి, జనవరి10:** ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ విభాగంలో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హెచ్ . కోక్యా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తల్లాడ-నవభూమి, జనవరి:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం ఫీడర్లో కరెంటు మరమ్మత దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని. ఆయా గ్రామాలు అన్నారు గూడెం, గోపాలపేట, నరసింహారావు పేట, మరియు లక్ష్మీ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో 11-01-2025న అంతరాయం కలుగును అని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తల్లాడ వారు తెలియపరచడమైంది.

# దక్షిణ భారతదేశస్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన రాఘవపురం విద్యార్థులు



**ఏనుకూరు, నవభూమి, జనవరి 10 :** మండల పరిధిలోని బురద రాఘవపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనపరిచి దక్షిణ భారత దేశ స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైనారు. ఈనెల 7 నుండి 9 వరకు మహబూబాబాద్ జిల్లా జడ్చర్ల లో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో ఆ పాఠశాలకు చెందిన కే మహిమ, ఎస్ శ్రావణి అనే విద్యార్థులు గణిత విభాగం సీనియర్స్ నుండి విజువలైజింగ్ మ్యాథ్స్ అనే అంశాన్ని ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందారు. దీంతో ఈ విద్యార్థులను దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు ఈ నెల 21 నుండి 25 వరకు పాండిచ్చేరిలో జరిగే దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్ ఫెయిర్ కు వెళ్తున్నారు. సైన్స్ ఫెయిర్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గైడ్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులు సాగి సుజాత పొట్ల రామారావును ఎంఈఓ శ్రీనివాస తో పాటు ఆ పాఠశాలలో ఉపాధ్యాయుల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయశ్రీ శ్రీనివాసరావు, పుల్లయ్య, భారతి, నరేష్,నాగేశ్వరరావు, బావ సింగ్,హేమలత పాల్గొన్నారు

# ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శమించిన శ్రీదాసాంజనేయ స్వామి

**ఖమ్మంనగరం, నవభూమి, జనవరి10:** ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ సెంటర్లో కొలువై ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామి వారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం విశేష అర్చన, శ్రీగోదా కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ప్రతాపని నర్సింహారావు, దేవాలయం అర్చకులు నల్లాన్ చక్రవర్తుల జనార్ధనాచార్యులు, ప్రతాపని వెంకటేశ్వర్లు, కొనతం కోటి, ప్రతాపని శైలజ, సత్యవాణి, ఉమ, యక్కల లక్ష్మి, బోనగిరి వెంకటేశ్వర్లు, సాయి భజనమండలి నాగేశ్వరరావు, నీలం లక్ష్మణరావు, అతిమాముల శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు





# మేడ్చల్‌లో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** ముక్కోటి ఏకాదశి తో మేడ్చుల్ లోని ఆలయాలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులతో కిటకిటలాడాయి.మేడ్చుల్ పరిధిలోని జై దర్శి, రాయిలా పూర్,ఘన్ పూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామి ఆశీస్సులు తీసుకున్నారు







# భాగ్యరథీ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

## గెలుపుపోందిన విద్యార్థులకు నగదు బహుమతులు అఃదజేత



**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** భాగ్యరధి డిగ్రీ కాలేజీ, చింతల్ లో విద్యార్థుల సృజనాత్మకతను సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల కోసం రంగోలీ మెహందీ పోటీలు, బాలుర కోసం పతంగుల పండుగ ఏర్పాటు చేశారు.పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను ప్రోత్సహిస్తూ కాలేజీ మేనేజ్‌మెంట్ అందజేసింది.మొదటి బహుమతి: రూ. 1000రెండవ బహుమతి: రూ. 500 మూడవ బహుమతి: రూ. 300ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు చల్ల గోవింద రెడ్డి, నల్ల జై శంకర్ గౌడ్, నేవలి వెంకట్ రెడ్డి, కూచిపూడి రామకృష్ణ, ఘండం రమేశ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులు అందజేశారు. పతంగుల పండుగ సందర్భంగా బాలురకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చైనా మంచా వాడకూడదని సూచించడంతో పాటు, ఇది తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిషేధించబడిందని తెలియజేశారు. కాలేజీ మేనేజ్‌మెంట్ అన్ని విద్యార్థులకు శుభ సంక్రాంతి మరియు హ్యాపీ పొంగల్ శుభాకాంక్షలు తెలియజేసింది. విద్యార్థులు సంక్రాంతి సెలవులను ఆనందంగా గడపాలని సూచించింది.కార్యక్రమాన్ని టీచింగ్ నాన్-టీచింగ్ స్టాఫ్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.













# అల్వాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు స్వామివారిని దర్శించుకున్న వారిలో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ఈటల రాజేందర్ సతీమణి జమునారాణి, అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ పోలీస్ స్టేషన్



ఎస్సై అంబికా గౌడ్ ఎస్సై సురేష్ రాజకీయ నాయకులు ఉన్నారు ఆలయ సిబ్బంది చక్కని ఏర్పాటు చేసి భక్తులకు ఆటంకం కలగకుండా చూసుకున్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరెడ్డి సురేందర్ వెంకటరామిరెడ్డి శివరామకృష్ణ సురేందర్ రెడ్డి రాము భక్తులు పాల్గొన్నారు తిరుమలేశు ని దర్శించుకున్న మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు






# కుత్బుల్లాపూర్‌లో వైకుంఠ ఏకాదశి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**కుత్బుల్లాపూర్ - జనవరి 10:(నవభూమి ప్రతినిధి)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడియి. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్గ్రామంమంలోనశ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం.ప్రతాప్ యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి,శ్రీ వైకుంఠనాథుడైన అనంత పద్మనాభ స్వామినీ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలను తెలియజేశారు.శ్రీనివాస్ మహావిష్ణు ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకున్నానన్నారు. మహిళా మణులు చేసిన కోలాట నృత్యాలు, భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీ అనంత పద్మనాభ స్వామిని విశేషంగా అలంకరించారు ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు.ఈ కార్యక్రమంలో నార్ల కంటి శ్యాం కుర్మా, నక్క ప్రకాష్, ఠాకూర్ విజయేందర్ సింగ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్పి వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మేయర్ శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు.అదే విధంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోలన్ నారాయణ రెడ్డి కాలనీలోని సంతోషి మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సీనియర్ మహిళానాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోలన్ నారాయణ రెడ్డి కాలనీలోని సంతోషి మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మేయర్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు.అదే విధంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోలన్ నారాయణ రెడ్డి కాలనీలోని సంతోషి మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మేయర్ శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి గారు నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు.అదే విధంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోలన్ నారాయణ రెడ్డి కాలనీలోని సంతోషి మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారిని దర్శించుకున్నారు.అదే విధంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కోలన్ నారాయణ రెడ్డి కాలనీలోని సంతోషి మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కుటుంబ సభ్యులు, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ%శీ% 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోనిగాయత్రి నగర్ లో వైకుంఠ ఏకాదశిలి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరిబౌద్ధ నగర్ లో శ్రీ సాయి బాబా ఆలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మి



నర్సింహా స్వామిలి వారి కల్యాణ మహోత్సవం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో వీరారెడ్డి,వెంకట్ రెడ్డి నార్లకంటి దుర్గయ్య,సాయిలు,శివ తదితరులు పాల్గొన్నారు.ఉత్తర ద్వార దర్శనం కార్పొరేటర్ గౌరీష్ పారిజాత శ్రీ స్వామి వారి దర్శనం.131 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ రోడ్ నెంబర్ 07 లోని శ్రీ హరిహర అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా కార్పొరేటర్ శ్రీ గౌరీష్ పారిజాత ఉత్తర ద్వారముగా స్వామి వారిని ఈ రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన భక్తులకు , వెంకటేశ్వర నగర్ వాసులకు ముక్కోటి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో ఎమ్మెల్యే వివేకానంద సమక్షంలో ఆలయ అర్చ్నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించా శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్పగారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసినియోజకవం ్గ్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాథ్ రెడ్డి, జాంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీ తదితరులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్ప కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ : సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాథ్ రెడ్డి, జాంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీతదితరులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మల్లప్పగారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సహిత కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ :సంతోషాలతో ఎల్లపుడు ఉండాలని స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరి నాథ్ రెడ్డి, జాంగా రెడ్డి, విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పద్మ రావు, కొలన్ జీవన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజు చారీ తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి వైకుంఠఏకాదశి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసు, రామకోటేశ్వరరావు, సాంబశివరెడ్డి, మేడా శ్రీనివాసరావు, వేమూరి నాగేశ్వరరావు, మౌలేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.ముక్కోటి వైకుంఠఏకాదశి సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ లోని వెలసినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో















వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడా శ్రీనివాసరావు, వేమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

**హైదరాబాద్, జనవరి 10, నవభూమి ప్రతినిధి-** దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ డాక్టర్ లయన్ విద్యారత్న కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన తన సందేశంలో విద్యార్థుల ఆరోగ్యం, విజయం, సాంస్కృతిక విలువలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని మరియు వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే పాఠశాల లక్ష్యమని చెప్పారు. భోగి వేడుకలలో భాగంగా చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం జరిగింది. ఈ ఆనవాయితీ పిల్లలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలిగిస్తుందని పెద్దలు విశ్వసిస్తారు. భోగిమంటలను వేసి పాత చెడులను దూరం చేసి కొత్త శుభాలను ఆహ్వానించే విధంగా సంక్రాంతి ఉత్సవం ప్రారంభమైంది. విద్యార్థులు అందమైన రంగవల్లులను తీర్చిదిద్ది పాఠశాల ఆవరణను మరింత ఆకర్షణీయంగా మార్చారు. రంగురంగుల గాలిపటాలను ఆకాశంలో ఎగురవేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను దేవాలయానికి తీసుకెళ్లి శ్రీ వేంకటేశ్వరుని ఉత్తరముఖ దర్శనం చేయించారు, ఇది వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, “పాఠశాలలో విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడమే మా లక్ష్యం. రాబోయే తరానికి మన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారాలని, వారి కాళ్లమీద నిలబడి, పదుగురికి ఆదర్శంగా నిలుస్తూ, ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నాం. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికితీయడం మా ప్రధాన బాధ్యత” అని చెప్పారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు రంగురంగుల సీతాకోకచిలుకల్లా ముస్తాబై వచ్చి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపేశారు. రంగవల్లుల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని వేడుకలను మరింత శోభాయమానం చేశారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో విద్యతో పాటు మన సాంస్కృతిక, సంప్రదాయ విలువలను నేర్పించడమే లక్ష్యం. ఈ విధంగా విద్యార్థులను దేశాభిమానులతో కూడిన సంస్కారవంతులుగా తీర్చిదిద్దే దిశగా పాఠశాల ముందుకు సాగుతోంది.















